క్లుప్తంగా

2న 'రావణవధ'


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాయిని

హన్మకొండ చౌరస్తా : హనుమకొండ పద్మాక్షి సిద్ధేశ్వర ప్రాంగణంలో అక్టోబర్ 2న నిర్వహించే (రావణవధ) దసరా ఉత్సవాల కరపత్రాలను శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రావుల సుదర్శన్, సభ్యులు సాంబరాజు రాజ్‌కుమార్, తోట పవన్, కనుకుంట్ల రవికుమార్, పూలగంథం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో స్వచ్ఛభారత్

రామన్నపేట : వరంగల్ జిల్లా సేవాపక్షం అభియాన్ కో-కన్వీనర్ కొంతం సంగీత్ ఆధ్వర్యంలో కొత్తవాడ ఆటోనగర్‌లోని హిందూ శ్మశాన వాటికలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్మశానవాటికలోని చెత్తా చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సేవా పక్షం అభియాన్ దేశాయిపేట మండల కన్వీనర్ కందగట్ల మల్లికార్జున్, ప్రముఖ డాక్టర్ శ్రీనివాస్‌వర్మ, వరంగల్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్ ముంద్రాతి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు జన్ను సుబ్రహ్మణ్యం, డివిజన్ ఇన్‌చార్జ్ ఠాకూర్ మహేందర్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కివీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఖిలా వరంగల్ : ఇటీవల జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేల్ ఇండియా కిక్ బాక్సింగ్ (ఉమెన్స్ సిటీ లీగ్) చాంపియన్ షిప్–2025 పోటీల్లో కరీమాబాద్ రోడ్డు ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన కివీ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థినులు గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించారు. 18 జిల్లాల నుంచి 37 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొనగా జిల్లా నుంచి కివీ స్కూల్‌కు చెందిన అశ్రిత, ఎం.నిత్య, ఎండీ.సోనయ్, ఎండీ.సనమ్, హిమ తేజశ్రీలు గోల్డ్‌మెడల్స్ సాధించగా మైథిలీ, భవ్య, మాళవిక, చందన్, దీక్షిత సిల్వర్ మెడల్స్ అందుకున్నట్లు ప్రిన్సిపాల్ దాసి సతీశ్‌మూర్తి తెలిపారు. శనివారం విద్యార్థినులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ దేవరప్రవీణ్‌కుమార్, కిక్ బాక్సింగ్ కోచ్‌లు మెమోంటోలు, ప్రశంసపత్రాలు అందజేసి అభినందించారు.

కాజీపేటలో పార్కింగ్ పరేషాన్

- మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో ఇష్టారీతిన వాహనాల నిలిపివేత
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, అధికారులు



కాజీపేట సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఇష్టారీతిన నిలిపిన వాహనాలు

కాజీపేట : స్థానిక మున్సిపల్ సర్కిల్ కార్యాలయం –2లో వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. సర్కిల్ కార్యాలయం ఆవరణలోనే తహసీల్దార్, ప్రభుత్వ వైద్య డిస్పెన్సరీ, మీసేవా, వ్యవసాయ శాఖ, వనిత క్యాంటీన్‌లు ఉన్నాయి. దీంతో కార్యాలయ ఉద్యోగులు, అధికారుల వాహనాలతో పాటు ఆయా కార్యాలయాలకు వచ్చే సందర్శకుల వాహనాలకన్నింటికి ఒకే ప్రాంగణం కావడంతో పార్కింగ్ స్థలం సరిపోవడం లేదు. సినిమా థియేటర్‌కు వచ్చే వారు, సమీపంలో ఇతరత్రా పనుల నిమిత్తం వచ్చే వారు కూడా తమ వాహనాలను ఇక్కడే పార్కింగ్ చేస్తుంటారు. అధికారుల కార్లను ఆయా కార్యాలయాల ఎదుట పార్కు చేసిన పిదప వాహనదారులు ఇష్టారీతిగా ద్విచక్రవాహనాలను నిలుపుదల చేస్తుండడంతో కొత్తవారు లోపలికి రావడానికి, లోపల ఉన్న వారు బయటకు వెళ్లడానికి స్థలం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల క్రమబద్ధీకరణ కోసం అధికారులు ఓ ఉద్యోగిని నియమించినప్పటికీ వాహనదారులు లెక్కచేయకుండా తరచూ వాగ్వాదానికి దిగుతుండడం సమస్యగా మారుతోంది. అధికారులు, ఉద్యోగులు సైతం తమ కార్లను బయటకు తీయలేక గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. సంబంధిత అధికారులు క్రమ పద్ధతిలో వాహనాలు నిలుపుదల చేసేలా చర్య చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

- పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్


విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న అతిథులు

హసన్‌పర్తి: దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ అన్నారు. నగరంలోని ఎస్వీఎస్ విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్‌లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు .అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ వల్ల అద్భుతమైన ఫలితాలు సాధ్యమన్నారు. దేశానికి మూలస్తంభాలు విద్యార్థులేనన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులకు వివిధ కంపెనీల్లో ప్లేస్‌మెంట్‌లో కల్పించడం హర్షనీయమన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారిగా పేర్కొన్నారు. ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు సాగినట్లయితే గమ్యాన్ని అధిరోహిస్తారన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్వీఎస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, రాథోడ్, ప్రిన్సిపాల్స్ రంజిత్, నవరత్న, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి


రెహాన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

రామన్నపేట : భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో పడి ఇప్పటి వరకు చనిపోయిన ముగ్గురు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. ఇటీవల భద్రకాళీ చెరువులో పడి చనిపోయిన 29వ డివిజన్ రామన్నపేటకు చెందిన ఎండీ.రెహాన్ కుటుంబాన్ని ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షల నష్టపరిహారం, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌లు అవినీతికి పాల్పడుతూ ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు సదాంత్, ఎండీ షఫీ, తాళ్లపెల్లి రమేశ్, గట్టు చందు, రాచర్ల జగన్, ఎండీ థైసిల్, క్రాంతి, భీమరాజ్, రాజు ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

వరంగల్ చౌరస్తా/రామన్నపేట: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ కోరారు. శనివారం వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమానికై టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. వరంగల్‌లో ఈనెల 22న సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కొందరు రాష్ట్ర కమిటీ నిర్ణయాలకు భిన్నంగా ఫెడరేషన్‌కు సంబంధం లేని వ్యక్తులు అడ్డదారిలో కమిటీ వేసుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని జిల్లా ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్, స్వామిదాస్ తీవ్రంగా ఖండించారు. వెంకటేశ్వర్లు, సురేందర్, రాజురెడ్డి, పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల జిల్లా పేరెంట్స్ కమిటీ

మడికొండ: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల హనుమకొండ జిల్లా పేరెంట్స్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పసుల అశోక్, ఉపాధ్యక్షుడిగా వెన్నమల్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా వేణు ప్రసాద్, సహాయ కార్యదర్శిగా రవీకుమార్‌ను కోశాధికారిగా మల్లస్వామి, అధికార ప్రతినిధిగా నక్క కుమారస్వామిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో మహిళ మృతి

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర, జిల్లానేతల నివాళి

ఖిలా వరంగల్ : ఎంసీపీఐ (యూ) పార్టీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ భార్య విద్యులత(52) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందింది. ఆమెకు భర్త ప్రతాప్, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలిసి ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, నగర కార్యదర్శి మాలోతు సాగర్ శనివారం మృతదేహన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రవి, వెంకన్న, జగదీశ్వర్ రాగసుధ, సంధ్య, కొముర‌య్య, బాబురావు, రామస్వామి, రాజమౌళి, ఉన్నారు.

పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఎస్‌జీపీఏటీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామమనోహర్


సమావేశంలో మాట్లాడుతున్న రామ మనోహర్

రామన్నపేట : 18 నెలలుగా ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల పెండింగ్ బకాయిలు సత్వరమే చెల్లించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్(ఎస్‌జీపీఏటీ) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో సంఘం మట్టెవాడ యూనిట్ సమావేశం కృష్ణకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రామ మనోహర్ మాట్లాడుతూ పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించాలని, కరువు భత్యం వాయిదాలు బకాయిలతో సహా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్రు సుధీర్ బాబు, వరంగల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు తుమ్మ వీరయ్య, గునిగంటి సాంబయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పెట్లోజు పరమేశ్వర్, కె కుమారస్వామి, భిక్షపతి, రఘుపతి, కాశిబుగ్గ యూనిట్ అధ్యక్షుడు మదార్ సాహెబ్, మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ అర్బన్ : మునిసిపల్ కార్పొరేషన్‌లో 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు బల్దియా అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఒక్కపూట 8 గంటల పని విధానం, పెండింగ్‌లో ఉన్న రీప్లేస్‌మెంట్, కనీస వేతనాలు తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈనెల 25, 26 రెండు రోజుల పాటు పనులను బంద్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు టి.ఉప్పలయ్య, జన్ను భాస్కర్ తదితరులు ఉన్నారు.

25లోగా వేతనాలు చెల్లించాలి

తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన సద్దుల బతుకమ్మ, దసరా సందర్భంగా ఈనెల 25లోగా అన్ని విభాగాల ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు అడ్వాన్స్‌గా అందచేయాలని జేఏసీ నాయకులు సీఎంహెచ్‌ఓ రాజారెడ్డికి వినతిపత్రాన్ని అందచేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేష్, గౌరవ అధ్యక్షుడు ధర్మరాజు, తదితరులు ఉన్నారు.

108 అంబులెన్స్ తనిఖీ



కాజీపేట: ఆపదలో ఉన్న వారికి సకాలంలో వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ అన్నారు. కాజీపేటలో 108 అంబులెన్స్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలో అత్యవసరంగా వినియోగించే పరికరాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అత్యవసర సేవలందించాలని ఆదేశించారు. తనిఖీల్లో జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్, పైలట్ ఠాకూర్ రాజాసింగ్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివకుమార్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులను ఆదుకోవాలి

న్యూశాయంపేట : రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధం చూపడం లేదని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషిచేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభ యూనియన్ అధ్యక్షుడు జి.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండలో నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లాలోని 4 మండలా ల నుంచి 31 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 27 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నవరాత్రోత్సవాలను విజయవంతం చేయాలి

కాజీపేట : కాజీపేట స్వయంభూ శ్రీశ్వేతార్కమూల గణపతి దివ్య క్షేత్రంలో దేవి నవరాత్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణ శర్మ అన్నారు. శ్వేతార్కుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శనివారం ఉత్సవ కరపత్రాలు, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి



వరంగల్ అర్బన్/కాజీపేట అర్బన్/ : దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు పెంచాలని, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పింఛన్‌దారులకు రూ. 4 వేలకు అందచేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు ప్రమోద్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పేయికి, న్యూశాయంపేట, కడిపికొండలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, ఇండ్ల

సంక్షిప్త సమాచారం

నాగేశ్వర్‌రావుకు వినతి పత్రాన్ని అందచేశారు.

వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడింది ఎర్రజెండానే



ఖిలా వరంగల్: తెలంగాణ సంస్థానంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడింది ఎర్రజెండాయేనని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ అన్నారు. శనివారం ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్‌లో పసునూటి వేణు అధ్యక్షతన సాయుధ రైతాంగ పోరాట బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు భూమిలేని నిరుపేదలందరికి భూమి పంచాలని, గుడిసె వాసులందరికి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, రత్నమాల, శ్రీనివాస్, రాజు, దుర్గయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విద్యారణ్యపురి: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండలోని కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం కళాశాలలో పేరెంట్, అధ్యాపకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఎమ్మెల్యేను కలిసిన అంబేడ్కర్ కమిటీ సభ్యులు

మడికొండ: మడికొండ అంబేడ్కర్ సంఘం నూతన కమిటీ సభ్యులు సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను శాలవాలతో సన్మానించారు.

ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు

వరంగల్ చౌరస్తా : వరంగల్ నర్సంపేట రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద వాహనాల అదుపు కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ తెలిపారు. శనివారం ఆర్ అండ్‌బీ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణపై చర్చించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

వేయిస్తంభాల గుడిని పరిశీలించిన అధికారులు

హన్మకొండ : హనుమకొండలోని వేయిస్తంభాల దేవాలయంలో విద్యుత్ సంబంధ ఏర్పాట్లను టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులు పరిశీలించారు. ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ టి.మధుసూదన్, హనుమకొండ ఎస్ఈ పి.మధుసూదన్ రావు, డీఈ జి.సాంబరెడ్డి, ఏడీఈ, ఏఈ, సిబ్బంది శనివారం రాత్రి వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు.

ముగిసిన శిక్షణ

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్‌కాలేజీలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో 15 రోజులుగా టెక్నికల్ స్కిల్స్ ఉద్యోగాలు పొందే నిమిత్తం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శనివారం సాయంత్రం ముగిసింది. కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలు ఎంతోఉపయోగపడుతాయన్నారు.

ముగిసిన గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పదవీకాలం

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పదవీకాలం ఇటీవలనే ముగిసింది. మళ్లీ నూతన సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ఆ సంఘం బాధ్యులు డాక్టర్ ఎస్‌సుజాత, డాక్టర్ హబీబుద్దీన్ శనివారం యూనివర్సిటీలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రంకు విన్నవించి వినతిపత్రంను సమర్పించారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ : మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి మాసశివరాత్రి పురస్కరించుకొని మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హెల్త్ అసిస్టెంట్‌కు నివాళి

ఎంజీఎం : శాయంపేట పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ పసునూటి రాజ్‌కుమార్ శుక్రవారం రాత్రి మృతిచెందడంతో కిషన్‌పురలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం హనుమకొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మదన్‌మోహన్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఖాదర్, అబ్బాస్ ఉన్నారు.

తహసీల్దార్ ఇక్బాల్ బాధ్యతల స్వీకరణ

ఖిలా వరంగల్: తహసీల్దార్‌గా మహమ్మద్ ఇక్బాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఇక్బాల్‌ను కార్యాలయ అధికారులు,సిబ్బంది వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

గుట్కాప్యాకెట్ల పట్టివేత

ఖిలా వరంగల్: నిల్వ చేసి పాన్‌షాపులకు విక్రయిస్తున్న ఓ వ్యక్తి వద్ద రూ.58,474ల విలువైన టొబాకో, గుట్కా ప్యాకెట్లను స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసినట్లు మిల్స్‌కాలనీ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. శివనగర్‌లోని ఓ కిరాణం షాపు నిర్వాహకుడు వేముశెట్టి విశ్వనాథం నిల్వ చేసి ప్ర భుత్వ నిషేధిత గుట్కా, టొబాకో ప్యాకెట్లను పాన్ షాపులకు సరఫరా చేస్తూ శనివారం మిల్స్‌కాలనీ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. ప్యా కెట్లను స్వాధీన పర్చుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

విద్యారణ్యపురి: విద్యార్థి దశలోనే విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థితిలోకి వెళ్లేలా ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని స్ఫూర్తి ప్రోగ్రాం జిల్లా కాలేజి యెట్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ నవీన్ కోరారు. శనివారం కృష్ణకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో జీవన కౌశలాలు పెంపొందించే విధంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ


కేయూ క్యాంపస్ : బతుకమ్మ ఆడుతున్న ఎంపీ కడియం కావ్య


కాజీపేట అర్బన్ : కడిపికొండలో..


నయీంనగర్ : హరిహర స్కూల్‌లో..


హన్మకొండ: ప్రైన్ కళాశాలలో..


ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో..

కేయూ క్యాంపస్ : తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్టిఫిషి యల్ యుగంలో కూడా బతుకమ్మ పండుగకు తెలంగాణాలో అత్యంత ప్రాధాన్యత గల ఈ బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం, పాలకమండలి సభ్యులు డాక్టర్ రమ, సుకుమారి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌జ్యోతి మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు మహిళా అధ్యాపకులతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు

గ్రేటర్ పరిధిలోని వరంగల్, హన్మకొండ, కాజీపేట, హసన్‌పర్తి పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబించే విధంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు.

ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం


వేయిస్తంభాల గుడి కోనేరులో బొడ్డెమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు


రెడ్డికాలనీలో బొడ్డెమ్మ ఆడుతూ..


తూర్పుకోటలో..

ట్రై సిటీలో చివరి రోజు శనివారం మహిళా భక్తులు బొడ్డెమ్మ ఆడారు. రాత్రి నిమజ్జనం చేశారు. బల్దియా పాలకవర్గం, ఉన్నతాధికారులు చొరవలేకపోవడంతో చీకట్లలో బొడ్డెమ్మ కార్యక్రమాలను ముగించాల్సి వచ్చిందని మహిళ భక్తులు అసహనం వ్యక్తం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్